ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలుకు సహకరించండి

-సభలు, సమావేశాలు, ర్యాలీలు, వాహనాలకు అనుమతులు పొందండి
- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ విజయ సునీత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఈ నెల 16వ తేదీ నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేసారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన 24 గంటలు, 48 గంటలు, 72 గంటలులో తొలగించవలసినవి తొలగించి ఎన్నికల కమిషన్ కు నివేదించటం జరిగిందన్నారు. వ్యక్తిగత దూషణలకు, మతపరమైన కార్యకలాపాలకు దూరంగా వుండాలని సూచించారు. బహిరంగ సమావేశాలకు సింగల్ విండో ద్వారా అనుమతులు పొందాలన్నారు. అన్ని ప్రదేశాలలో వీడియో చిత్రీకరణ జరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలలో పునరావాస చర్యలు చేపట్టవచ్చిని తెలిపారు. బహిరంగ సమావేశాలు, ర్యాలీలు జరిపినప్పుడు స్థానిక పోలీసులకు లోకేషన్, సమయం తెలియజేస్తూ అనుమతులు పొందాలన్నారు. అటువంటి సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే విధులు నిర్వర్తించ రాదనీ తెలిపారు. ఎన్నికల ప్రచారానికి మతపరమైన కేంద్రాలు వినియోగించరాదన్నారు. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ ఫారం-1 ద్వారా జారీ చేయడం జరుగుతుందని, అందులోనే నామినేషన్లు వేసే తేదీలు, సమయం, స్థలం ప్రకటించడం జరుగుతుందన్నారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసే సమయంలో పత్రాలు జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, లేకుంటే తిరస్కరణకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. అవసరమైతే అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సహాయం తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటన మేరకు ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్లు స్వీకరణ, 26న పరిశీలన, 29 వరకు విత్ డ్రాయల్, మే 13 న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటాయన్నారు. పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు రూ.25 వేలు, శాశన సభకు పోటీ చేసే అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అందులో 50 శాతం చెల్లిస్తే సరిపోతుందని వివరించారు. అదేవిధంగా ఎంపి అభ్యర్థులు ఫారం 2ఎ, ఎంఎల్ఏ అభ్యర్థులు ఫారం -2బి లలో నామినేషన్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అభ్యర్థి కొత్తగా బ్యాంకు ఖాతా తెరవాలన్నారు. నామినేషన్ తేదీలలో పబ్లిక్ హాలీ డేస్ మినహా మిగిలిన తేదీలలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 03.00 గంటల మధ్య స్వీకరించడం జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒకరు, గుర్తింపు పొందని అభ్యర్థులకు పది మంది ప్రతిపాది0చాలన్నారు. అనంతరం ఎంసిసి, సి విజిల్, ఎంసిఎంసి గురించి, నామినేషన్ గురించి, సువిధ యాప్ గురించి కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు వివరించారు. ఈసమావేశంలో డిఆర్ఓ బి. పద్మావతి, ప్రత్యేక ఉప కలెక్టర్ పి. అంబేద్కర్, ట్రాన్స్పోర్ట్ అధికారి లీలా ప్రసాద్, ఆర్ అండ్ బి ఇఇ బాలసుందర బాబు, డ్వామ పిడి ఎం. శివయ్య, మీడియా నోడల్ అధికారి పి. గోవింద రాజులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు స్పందన రద్దు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సునీత గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరగదని చెప్పారు. కాబట్టి అర్జీదారులు శుక్రవారం వినతులు సమర్పించడానికి ఐ టి డి ఏ కార్యాలయానికి రావద్దని కోరారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత తిరిగి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ మార్పును అందరు గమనించాలని కోరారు.

ప్రలోభాలతో భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసుకుంటున్న ఆదివాసీలు

ఎన్నికల సమయంలోనే ఆలోచన చేయాలంటున్న భారత్ ఆదివాసీ పార్టీ

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రలోభాలకులకు లొంగి ఆదివాసీలు భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసుకుంటున్నా రని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రిచెట్టి పోతురాజుతో కలిసి ఆయన మాట్లాడుతూ పాలకులు, రాజకీయ పార్టీలు నువ్వే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ ఏదో ఒక పేరుతో ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇటువంటి సమయంలో ఆదివాసీలు ఆలోచన చేయవలసిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీల నేతలు వారి పిల్లల, వారి కుటుంబాల, వారి కులాల భవిష్యత్తు మార్చుకొనే ప్రయత్నంలో భాగంగానే ఈ భవిష్యత్తు డ్రామాలు ఆడుతున్నారనీ, ఆదివాసీల త్యాగాల మీద వారి భావితరాల భవిష్యత్తుకు పునాదులు నిర్మించుకుంటున్నారని ఆరోపించారు. మన్య ప్రాంతంలో నిర్మించే ఏ పవర్ ప్రాజెక్ట్ అయినా, ఏ చెక్‌డ్యామ్‌లైనా, ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఆదివాసీలే సమిదలవుతున్నారనీ, పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తున్న తరుణంలో వేలాదిమంది ఆదివాసీ కుటుంబాలు నిరాశ్రయులవుతున్నారనీ, వారికి నష్టపరిహారం అందించడంలో పాలకులు అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఆదివాసీలపై పాలకులకు ఉన్న కపట ప్రేమకు నిదర్శనం అన్నారు. బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో కలిపితే గిరిజనులకున్న 6శాతం రిజర్వేషన్‌ని వారే అనుభవిస్తారు. కానీ పాలక, ప్రతి పక్ష పార్టీలు బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలుపుతామంటూ గందరగోళ పరిస్థితి నెలకొల్పా రన్నారు. నిరుద్యోగులకు గుండెకాయ వంటి జీఓ 3 రద్దు చేసీ ఆదివాసీ హక్కులు హరించారన్నారు. ఆదివాసి గిరిజనులకున్న 6 శాతం రిజర్వేషన్ కు మైదాన ప్రాంత గిరిజనులైన లంబాడ, ఎరుకుల వంటివారు పోటి పడే పరిస్థితులు కల్పించారన్నారు. నకిలీ, కృత్రిమ గిరిజనులను ప్రభుత్వాలే తయారు చేస్తున్నాయని, రాజకీయ పదవులు కూడా వారికే కేటాయిస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివాసీలకు కేటాయించిన ఒక ఎంపీ, ఏడు ఎమ్మెల్యే స్థానాల వెనుక ఆదివాసేతరులు ఉండి, వారిచేత తప్పుడు నిర్ణయాలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటప్పుడు ఆదివాసీలకు రాజకీయ పార్టీలు ఇచ్చే భవిష్యత్తు గ్యారంటీలు అవసరం లేదన్నారు. ఆదివాసీలను కట్టుబానిసలుగా వాడుకుంటున్న వారిని ప్రశ్నించవలసిన తరుణం ఆసన్నమైందన్నారు..ఆదివాసేతర పార్టీల మేనిఫేస్టోలు ఆదివాసీలకు పనిచేయవని, ఆదివాసీల హక్కులు,చట్టాలు కాపాడుకోవాలంటే ఆదివాసీల రెక్కల కష్టంతో ఏర్పడిన భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థులనే ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

బోర్డు ఏర్పాటులో రెవెన్యూ జాప్యం ఎందుకో?

విశాలాంధ్ర - అనంతగిరి : కాశీపట్నం పంచాయతీ పరిధిలో బంగారమ్మపేట ఆలయం పరిధిలో ప్రభుత్వ భూముల్లో మాయమైన రెవెన్యూ శాఖ బోర్డు మరల ఏర్పాటు చేయడంలో రెవెన్యూ సిబ్బంది ఎందుకు జాప్యం చేస్తున్నారని విమర్శలకు దారితీస్తుంది. 13-1,13-2, సర్వే నంబర్లలో ఇది ప్రభుత్వ భూమి ఇది కొనుగోలు అమ్మకాలకు చట్ట విరుద్ధం అనే బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఇది భూబకాసుర్లకు నచ్చకపోవడంతో తమ లావాదేవీలకు అడ్డుగా ఉంటదని ఆ బోర్డు మాయం చేశారు. ఇదే విషయం రెవెన్యూ శాఖ సిబ్బందికి పత్రికా ముఖంగా తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం విశేషంగా చెప్పవచ్చు. ఈ భూవ్యవహారంపై ఏమైనా అందరికి తెలిసే జరిగిందా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నిద్రవస్తాలో ఉన్న రెవెన్యూ శాఖ స్పందించి ఈ ప్రాంతంలో మరల ప్రభుత్వ భూమి అని నిర్ధారిస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే వివాదాస్పద భూ వ్యవహారంలో అనేక లావాదేవీలు జరిగే ప్రమాదం ఉందని ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ విస్తృత పర్యటన

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అడిషనల్ ఎస్పీ, రంప చోడవరం ఓఎస్డీ మహేశ్వర రెడ్డి, అడిషనల్ ఎస్పీ చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా చింతూరు మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల సింగన్న గూడెం, తుమ్మల, సరివెల బొడ్డుగూడెం గ్రామాలతో పాటు మావోయిస్టు ప్రభావిత గ్రామలైన ఏడుగుర్రాలపల్లి, పేగ గ్రామ పంచాయతీ పరిధిలో గల అల్లిగూడెం, పేగ గ్రామాల్లోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో చింతూరు సర్కిల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజాపాల కూటమిదే అధికారం : మాజీ మంత్రి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : రాబోయే ఎన్నికల్లో తెదేపా జనసేన భాజాపాల కూటమిదే అధికారం అని మాజీమంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు మండలంలో గల చిలకల గడ్డ గ్రామంలో స్థానిక పాత్రికేయులతో న్యాయం మాట్లాడారు ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారని చెప్పారు గిరిజన ప్రాంత అభివృద్ధిని వైకాప ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని చెప్పారు ఆయా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కానరాని పరిస్థితి ఉందని చెప్పారు అందువలన ప్రజలంతా అన్ని గమనిస్తూ ఉన్నారని ఎన్నికలవేళ తగిన గుణపాఠం తప్పక చెబుతారని చెప్పారు వైకాపాను గది నుంచి కూటమిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కచ్చితంగా కూటమి మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు గిరిజన అంతా కూడా ఏకమై కూటమికి మద్దతుగా నిలిచి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చొంపి గ్రామంలోడ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-అరకులోయ:అరకులోయ మండలంలోని కూత వేటు దూరంలో ఉన్న చొంపి గ్రామంలో డ్రైనేజీలు లేక గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి కొళాయిలు ఏర్పాటు చేయాలి కానీ డ్రైనేజీలు నిర్మాణం చేపట్టకుండానే వీధి కొళాయిలు ఏర్పాటు చేయడంతో ఎక్కడికక్కడ మురుగు నీటి నిల్వ ఉండి దోమలు,ఈగలు క్రిమి కీటకాలు పెరిగి పలు రోగాల బారిన పడుతున్నామని చొంపి గ్రామ గిరిజనులు వాపోతున్నారు.సంబంధిత అధికారు లకు ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నెలకొన్న డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చెయ్యక పోతే అల్లూరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు గిరిజనులు తెలిపారు.

భాగ్యలక్ష్మికి శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-జీకే వీధి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి జీకే వీధి మండల ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాభినందనలు తెలిపారు. పాడేరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భాగ్యలక్ష్మిని వీరంతా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు తామంతా భాగ్యలక్ష్మి వెంట నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. సమర్థవంతులైన భాగ్యలక్ష్మి ఈబాధ్యతను అప్పగించినందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎంపీపీ బి.కుమారి, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సీహెచ్ ఆనందరావు లోత దేముడు ఎంపీటీసీలు, సర్పంచులు, జేసిఎస్ కన్వీనర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు భాగ్యలక్ష్మి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అంతర్ రాష్ట్ర సమన్వయ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం, రాయగడ, కోరాపుట్ జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహణకు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని ఆయా జిల్లాల అధికారులు నిర్ణయించారు. మూడు జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్‌లతో గురువారం సమన్వయ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ విధానంలో జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్‌కుమార్ ఈసమావేశాన్ని సమన్వయ పరిచారు. సజావుగా, నిష్పాక్షికమైన ఎన్నికలే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. జిల్లాల్లో ఒకే దశలో ఎన్నికలు జరుగుతున్నాయని, ప్రత్యేకించి ఐడీ మద్యం, మాదకద్రవ్యాలను అరికట్టడం, ఉచితాల పంపిణీని నియంత్రించడం, పోలింగ్ సిబ్బందికి వాహనాలు సమకూర్చడం, జిల్లాల సరిహద్దుల్లో పోలింగ్ సిబ్బంది వెళ్ళడం వంటి అంశాల్లో సమన్వయం ఉండాలన్నారు. కొటియా గ్రామాల్లో ఎన్నికల నిర్వహణ, సరిహద్దుల గుండా మద్యం రవాణా, రైల్వేలు-బస్సుల ద్వారా గంజాయిని తరలింపు నియంత్రణ, ఇరువైపుల సరిహద్దు చెక్‌పోస్టులపై నిఘా ఉంచడం జరగాలని ఆయన అన్నారు. ఎన్నికలకు వాహనాలను సమకూర్చడంలో రెండు వైపుల సహకారం అవసరమన్నారు.

కొటియా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కొటియా ప్రాంత ఎన్నికలను గూర్చి మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా ఓటు వేయడానికి అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. "ఓటు వేయకుండా అడ్డుకోకూడదని "ఆయన ఉద్బోధించారు. న్యాయపరమైన పరిధిలో ఉందని ఆయన పేర్కొంటూ జిల్లా యంత్రాంగాలు ఓటర్ల స్వేచ్ఛకు భంగం కలిగించ రాదని స్పష్టం చేశారు. 'ఓటర్లు తమ ఇచ్ఛానుసారం ఓటు వేస్తారు, ఇది చారిత్రాత్మకంగా కొనసాగుతోంది' అని ఆయన అన్నారు. మాజిల్లా యంత్రాంగం ఓటర్లను అడ్డుకోదని, మీజిల్లా యంత్రాంగం ఓటర్లను అడ్డుకోవద్దని" స్పష్టంచేయగా అందుకు కోరాపుట్ జిల్లా యంత్రాంగం సహకరించేందుకు అంగీకరించింది. 22గ్రామాలకు 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈజాబితాను కోరాపుట్ జిల్లాకు పంపుతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా గుండా వెళ్ళే పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఆటంకం కలగదని రాయగడ జిల్లా కలెక్టర్ అభ్యర్థన మేరకు ఆయన తెలిపారు.పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ సరిహద్దు చెక్ పోస్ట్‌లను ఏర్పాటుచేశామని, సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోరాపుట్ జిల్లా కలెక్టర్ వికీర్తివాసన్ మాట్లాడుతూ ప్రశాంతంగా, సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం అన్ని అంశాలలో సమన్వయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కోటియా ప్రాంతంలో 8 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 2 కేంద్రాలు సరిహద్దుకు సమీపంలో ఉన్నాయని చెప్పారు. కోటియా గ్రామాల్లో ఓటర్లకు తమ జిల్లా యంత్రాంగం ఎలాంటి ఆటంకాలు కలిగించవని తెలిపారు. రాయగడ జిల్లా కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ మాట్లాడుతూ కొంతమంది పోలింగ్ సిబ్బంది కొమరాడ మండలం మీదుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉందని, ఈతరుణంలో సహకరించాలని కోరారు.రాయగడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ హరీష్ బిసి, కోరాపుట్ పోలీసు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.ఈవీడియో కాన్ఫరెన్స్ లో ఇన్‌ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్‌డిసి ఆర్‌వి సూర్యనారాయణ, జిల్లా రవాణా అధికారి సి మల్లిఖార్జున రెడ్డి, ఎస్ ఇ బి ఏ ఇ ఎస్ జీవన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : సి.విజల్ యాప్ నందు వచ్చే ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ రిటర్నింగు అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై రిటర్నింగు అధికారులతో జిల్లా కలెక్టరు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పౌరులు కోడ్ ఉల్లంఘన సంబంధించి చర్యలు గుర్తించినచో సి.విజల్ యాప్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని, నమోదు చేసిన 100 నిమిషాల్లో స్పందించి ఫిర్యాదుదారునికి తీసుకున్న చర్యలు గురించి తెలియజేయాలన్నారు. సి-విజిల్ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులపై పర్యవేక్షణ ఉంటుందని కావున వాటి పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. కంట్రోల్ కేంద్రాలు నిరంతరం పనిచేయాలని, రాత్రి సమయాలలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తనిఖీ బృందాలు పిర్యాదు అందిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లుటకు సిద్దంగా ఉండాలని తెలిపారు. పెండింగు ఫారాలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. షెడ్యూలు విడుదల చేసిన పది రోజుల తరువాత ఫారాలపై చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉండదని, కావున ఎన్నికల నిబంధనలను అనుసరించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి సిబ్బందికి శిక్షణ యిప్పించుటకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి తరలింపు, స్ట్రాంగు రూం,రవాణా, భద్రత, పంపిణీ ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో పాలకొండ రిటర్నింగు అధికారి మరియు సీతంపేట ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి, సాలూరు రిటర్నింగు అధికారి మరియు పార్వతీపురం ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్ ఆర్.వి. సూర్యనారాయణ, రిటర్నింగు అధికారి, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, కురుపాం రిటర్నింగు అధికారి, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ.వి.రమణ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ సంతోషిణి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మునిసిపాలిటీలోని కోడిగుడ్ల వీధికి చెందిన మాడెం శ్రేయాస్ (17) పట్టణంలోని వేదాంత జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసాడు. చదువులో రాణించలేకపోతున్నాని, ఇంటికి మంచి పేరు తీసుకురాలేక పోతున్నానే కారణంతో మనస్థాపం చెంది గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఐరెన్ రాడ్డుకు ఉరివేసుకుని చనిపోయాడన్నారు. పట్టణ ఎస్ఐ సంతోషిణి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందచేశారు.

'కేజీబివి'ని డిప్యూటీ డైరెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని జోగింపేట కేజీబీవీ పాఠశాలను రాష్ట్ర సమగ్రశిక్ష డిప్యూటీ డైరెక్టర్ డాక్టరు ఎస్ డి వి రమణ గురువారం సందర్శించారు. పాఠశాలలో బాలికలకు అందజేస్తున్న భోజనాలను తనిఖీ చేసారు. స్వయంగా ఆయన భోజనాలను పిల్లలకు వడ్డించారు. పదవతరగతి బాలికల విద్యా, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో రెండవ విడతలో కేజీబీవీకి విడుదలయిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ను పరిశీలించారు. భవిష్యత్‌లో అన్ని కేజీబీవీలలో సైన్స్ ఉపాధ్యాయినీలందరికి ట్రైనింగ్ ఇప్పించాలని చెప్పారు. పంచతంత్ర వంద రోజుల పరీక్ష ప్రణాళికా బద్ధంగా జరగడంవలన మంచి ఫలితాలు సాధించే అవకాశం ఎక్కువని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ రోజారమణి, ఏపిఓవైకెబి హరిప్రసాద్, చొక్కాపు శ్రీనివాసరావు, డ్రిల్ మాస్టారు గాంధీ, జోగమ్మపేట కేజీబీవీ ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య, పాఠశాల సిబ్బంది శైలజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షటిల్ పోటీలు

విశాలాంధ్ర-సీలేరు : విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లో రాణించాలని సీఆర్పీఎఫ్ జీ 42 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ సురేష్‌బాబు అన్నారు. సీఆర్పీఎఫ్ జీ 42 బెటాలియన్ పోలీసులు సివిల్ యాక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా సీలేరు విద్యార్థులకు షటిల్ పోటీలను నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఏపి జెన్‌కో ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే క్రీడాపరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఈ సందర్భంగా షటిల్ సింగిల్స్, డబుల్స్ విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి కె.సౌమ్య పాల్గొన్నారు.

11 మంది వాలంటీర్లను తొలగించిన రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో పాంచాలి గ్రామానికి చెందిన 11మంది వాలంటీర్లను సాలూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు వారిని విధుల నుండి తొలగించడం జరిగిందని ఎంపీడీవో పి లక్ష్మీకాంత్ తెలిపారు. మండలంలో గల పాంచాలి గ్రామానికి చెందిన ఈ 11 మంది వాలంటీర్లు ఈ నెల 19వ తేదీన వివిధ రాజకీయ కార్యకలాపాలలో పాల్గొన్నందున వీరు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడంపై వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇకమీదట ఎవరైనా వాలంటీర్లు రాజకీయ పార్టీల కార్యకలాపాలలో పాల్గొనడం జరిగితే అట్టివారిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయని ఎంపీడీవో సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై గ్రామ పంచాయతీ మరియు సచివాలయ కార్యదర్శులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో ఎన్నికలు సజావుగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గిరి శిఖర గ్రామాలలో సంధ్యారాణి పర్యటన

- బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి అనూహ్యస్పందన
- 100 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలోగల గిరిశిఖర గ్రామాలైన మోటపోడు శతాభి గరిసిగొట్టి చిట్లలద గిరిజన గ్రామాలలో గురువారం పోలిట్ బ్యూరో సభ్యురాలు టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి సుడిగాలి పర్యటన చేశారు ఈ సందర్భంగా ఆయన గిరిజనులతో మమేకమై మాట్లాడారు ఒక్క అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేసిన పథకాలన్నిటిని అమలు చేయడమే కాకుండా ఐటిడిఏ నుండి గిరిజనులకు కావలసిన పాదకాలని అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎమ్మెల్యేగా పనిచేసిన డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన రాజన్న ధర ఏమి చేశారని ఆమె అన్నారు ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ ఎన్నికలప్పుడే గిరిజనులు రాజన్న దొరకు గుర్తుకు వస్తారని అన్నారు. పాచిపెంట మండలం మూటకూడు, సతాబి, గరిసగుడ్డి గిరిశిఖర పంచాయతీలు చిట్టెలబలో జరిగే 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు గిరిజనుండి వస్తున్న ఆదరాభిమానాలు ఏనలేనివనీ ఆమె అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరి కండువాలు వేసుకున్నారు. గ్రామ నాయకులు దోనేరు ఆనంద్ ముఖి రామస్వామి కలిసి అప్పలస్వామి ముఖి సింహాచలంతో 100 కుటుంబాలకు సంధ్యారాణి కండువాలు వేసి టిడిపి పార్టీలోకి స్వాగతం పలికారు. కరెంట్ బిల్లులు, గ్యాస్ రెట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని రోజు కూలీ చేసుకొనే మాకు ఎలా బ్రతకాలో తెలియటంలేదని గిరిజనులు చెప్పుకున్నారు. వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీతో వాహనాలు, వడ్డీలేని రుణాలు మొదలగునవి తెలుగుదేశం పార్టీలో ఇచ్చేవారని ఇప్పుడు అలాంటివి ఏమీ రావటం లేదని వారు తెలిపారు. తల్లి లాంటి ఐ.టీ.డీ.ఏను నిర్వహించడం చేసి గిరిజనుల విద్య, వైద్యం, ఉద్యోగ- ఉపాధి లేకుండా ఈ ప్రభుత్వం చేసిందని వారు విన్నవించుకున్నారు. పోలిట్ బ్యూరో సభ్యులు, టీడీపీ - జనసేన అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో వుంటాయని, లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పుడు ఎవరికీ భయపడనవసరం లేదని, స్వేచ్ఛగా మీ మద్దతు తెలియజేయవచ్చని ఇప్పటివరకు మిమ్మల్ని భయపెట్టి, బెదిరించిన వారు ఇకపై మిమ్మల్ని ఏమి చేయలేరని వారికి ధైర్యం నింపారు.ఈ ఐదేళ్ళ జగన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో జరిగిన అరాచకాలను,ఆకృత్యాలకు సవివిరంగా వివరించారు.గత తెలుగు దేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ప్రజలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందించిన దాదాపు 86 పథకాలను ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసి ప్రజలను అన్యాయం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. మీ ఇంటి ఆడపడుచు గా నన్ను ఆశీర్వదించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ ముఖి సూర్యనారాయణ, సర్పంచులు గూడేపు యుగంధర్, కొత్తల పోలినాయుడు, ఎంపీటీసీ ఉమ, జనసేన మండల అధ్యక్షులు జగదీష్, గొర్లె సత్యం, దండి మోహన్ రావు, మధ్యారావు, బలరాం, పాపారావు, కొట్యాడ సత్యనారాయణ, బ్రహ్మన్న తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు వార్తలను నమ్మవద్దు

విశాలాంధ్ర-సీలేరు : గిరిజన గ్రామాల్లో దొంగలు సంచరిస్తున్నారంటూ సోషల్ మీడియాల్లో వస్తున్నతప్పుడు వార్తలను నమ్మవద్దని జీకేవీధి సీఐ అప్పలనాయుడు, సీలేరు ఎస్సై రామకృష్ణ అన్నారు. ఈమేరకు మండలంలోని దుప్పలవాడ పంచాయతీ పిల్లిగెడ్డ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. తమ గ్రామాలకు ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అంతేకానీ వారిని అదుపులోకి తీసుకొని వారిపై చట్టవ్యతిరేకంగా శిక్షించరాదని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, ఏమైనా తమ దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామి ముడుపుల పూజలకు పోటెత్తితున్న భక్తజనం

విశాలాంధ్ర-సీతానగరం : మండలకేంద్రంలో శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయానికి గురువారం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. ప్రతీ గురువారం ముడుపుల పూజలకు వేకువ జామునుండే భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలను చేస్తున్నారు. ఆలయ అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, కృష్ణామాచార్యులు, మురారీ తదితరులు ముడుపుల పూజలను దగ్గరుండి చేయిస్తున్నారు. స్వామివారిని రకరకాల పూలతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ప్రతీ గురువారం నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి నరసింహస్వామీ ముడుపుల పూజలకు దూరప్రాంతాల నుండి కూడా పెద్దఎత్తున వాహనాలతో భక్తజనం తండోపతండాలుగా వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. పూజలయ్యాక తీర్థం తీసుకోవడానికి, ప్రసాదాలు తీసుకోవడానికి గంటల తరబడి క్యూలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు బ్యాచులవారీగా భక్తులు ముడుపులు పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతీ గురువారం దాదాపు రెండు వేల మంది భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించడం గమనార్హం.

విద్యార్థుల్లో పఠన, చేతి రాత నైపుణ్యాలను మెరుగుపరచండి

పార్వతీపురం ఎంఈఓ 1 సామల సింహాచలం

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషల్లో పఠన,చేతి రాత నైపుణ్యాలను మెరుగుపడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పార్వతీపురం మండల విద్యాశాఖాధికారి 1 సామల సింహాచలం అన్నారు. గురువారం ఆయన గెంబలి వారి వీధి, తెలుగు బ్రాహ్మణ మున్సిపల్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగాటీచర్ల డైరీలను, లెస్సన్ ప్లాన్స్ తనిఖీ చేశారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పూర్తి చేసి ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వర్క్ బుక్స్ పరిశీలించి, విద్యార్థుల కు చేతి రాతను చక్కగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ఆంగ్ల భాషా పఠన సామర్థ్యాలను పరిశీలించి చక్కగా చదివిన విద్యార్థిని లను అభినందించారు. ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు లెర్న్ ఏ వర్డ్ పదాలను బోర్డ్‌పై ఉన్నవి చదివించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే తెలుగు, ఆంగ్లంలో పఠన, చేతి రాత నైపుణ్యాలపై చక్కగా తర్ఫీదు ఇవ్వాలని టీచర్లకు సూచించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించి బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఆర్.శ్రీదేవి, జి.సురేష్, సీఆర్‌ఎంటి బ్రహ్మాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులు మింగి నీళ్లు ఇవ్వని సర్కారు

విశాలాంధ్ర-రంపచోడవరం:తూర్పు ఏజన్సీ రంపచోడవరం మండలం బోలగొండ గ్రామపంచాయితీ పరిధిలోని చెరుపూరు గ్రామంలో 200వరకు కుటుంబాలు కలవు.అందులో 120కుటుంబాలు మంచినీళ్ళు అందక ఇబ్బంది పడుచున్నారు.తీవ్ర మంచినీటి కొరత ఏర్పడటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాధనలతో కేంద్రప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు చేసింది. మంజూరు అయిన నిధులు రాష్ట్ర ప్రభుత్వము సక్రమంగా పనులు చేపట్టకపోవడంవలన లక్ష్యం నీరు గారి గిరి పుత్రులకు తాగునీరు అందని పరిస్థితి నెలకొంది. తీవ్ర తాగునీటి కొరత ఏర్పడటంతో తాగునీటి కోసం గ్రామస్తులు అలమటిస్తున్నారు. అసలే వేసవి తీవ్ర నీటికొరత ఈగండం గడిచేదేట్టా అని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు పట్టించుకోక పోవడంతో నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు విన్పుస్తున్నాయి.ఇప్పటికైనా చెరుపూరు గ్రామంలో మంచినీటి కొరతను తీర్చి సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని సోళ్ళ బొజ్జిరెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుతున్నారు.

తూనికలు కొలతల అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-పాలకొండ : తూనిక యంత్రాలకు సీల్ లేకపోతే చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ విశ్వేశ్వర రావు హెచ్చరించారు. పాలకొండ పట్టణంలో పలు దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సీల్ లేని 10 తూనిక యంత్రాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో శ్రీకాకుళం ఇన్స్పెక్టర్ రాజా రమేష్, పార్వతీపురం ఇన్స్పెక్టర్ రత్న రాజు, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పలు పోలింగు కేంద్రాలను సెక్టోటిరియల్ అధికారి పరిశీలన

విశాలాంధ్ర- సీతానగరం : పార్వతీపురం శాసనసభ రిటర్నింగ్ అధికారి ఆదేశాలమేరకు వెంకటాపురం, బూర్జ, కృష్ణరాయపురం గ్రామాల్లోని పోలింగు కేంద్రాలను సెక్టోటిరియల్ అధికారయిన ఈఓపిఆర్డీ కుమార్ వర్మ గురువారం తన టీం సభ్యులతో కలిసి సందర్శన చేశారు. గ్రామాల్లోని బిఎల్ఓ లకు తగు సూచనలు తెలియజేసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉన్న బ్యానరులు, గోడమీద రాతలు, వాల్ పేపర్స్, పార్టీల నాయకులు చిత్రాలు కలిగిన కరపత్రాలు ఉంటే పూర్తిగా తొలగించాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న విగ్రహాలకు ముసుగులు ధరించారు. ఆయనతోపాటు ఆయా గ్రామాల కార్యదర్శులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మినీ ఏటీఎం ప్రైవేట్ ఆపరేటర్లతో తహసిల్దార్ మౌలానా పాజల్ గురువారం సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు/ అమాయకులైన గిరిజన ప్రజలు క్రెడిట్ కార్డులతో డబ్బులు విత్‌డ్రా చేయడానికి వచ్చినప్పుడు వారిని మభ్యపెట్టి ఎక్కువ డబ్బులు విత్డ్రా చేసి ఎవరినీ మోసం చేయకూడదని, అలా చేస్తే క్రిమినల్ కేసులు పెట్టి యాక్షన్ తీసుకుంటామని మినీ ఏటీఎం ప్రైవేట్ ఆపరేటర్లను హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మండల మినీ ఎటిఎం ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జిసిసి సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం : మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా అమలు జరుగుతున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి గూర్చి అవగాహణ కార్యక్రమాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ తెలిపారు. గురువారం ఆయన మన్యంజిల్లాలోని కురుపాం, సాలూరు, కొమరాడ, జిఎల్ పురం తదితర మండలాల జిసిసి ఉద్యోగులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వ హించారు. గిరిజన సహకార సంస్థలో కొనుగోలు, అమ్మకాలులో నగదు లావాదేవీలు నిర్వహించే సిబ్బంది డబ్బును బ్యాంకుకి, కార్యాలయానికి తీసుకొనివెళ్ళే సమయంలో తగు ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం అమ్మకాలు జరిగేనగదును స్తానిక బ్రాంచిలో జమ చేయాలనీ కోరారు. ఇదిలా ఉండగా గిరిజన ఉత్పత్తులు సేకరణ తదితర అంశాలపై చర్చించారు.

అడవిలో బిఎస్ఎన్ఎల్ మూగనోము

విశాలాంధ్ర-కురుపాం : అడవిలో బిఎస్ఎన్ఎల్ మూగ నోము పట్టింది. ఫలితంగా గిరిజన ప్రాంతాల్లో సమాచార వ్యవస్థ స్తంభించిపోయింది. మన్యంలో గిరిజనానికి సమాచార వ్యవస్థ సుగమం చేసేందుకు అప్పటి ప్రభుత్వం సుమారు 80 గిరిజన గ్రామాలకు సిగ్నల్ అందుబాటులో ఉండేలా పంచాయతీ కేంద్రాలైన జి. శివడ, వలసబల్లేరు గిరిజన గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్లు నిర్మించారు. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ కేవలం అవి దిష్టిబొమ్మల ఉండడం తప్ప గిరిజన ప్రజలకు సిగ్నల్ సేవలు అందుబాటులో ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ గిరిజన గ్రామాల ప్రజలు మాట్లాడుతూ ఎప్పుడు సిగ్నల్ వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదని కొన్ని సందర్భాల్లో నెలల గడుస్తున్నా సిగ్నల్ ఉండని పరిస్థితి ఉందని అటువంటి టవర్లు ఎందుకు మా గ్రామాల్లో నిర్మించారో అర్థము కావడం లేదని అత్యవసర సమయంలో కనీసం 108 కి ఫోన్ చేద్దామంటే సిగ్నల్ పనిచేయక ఆటోలతో ఆసుపత్రికి తీసుకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందని అటువంటి టవర్లు మాకు ఎందుకని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టవర్ మరమత్తలు ఆయన చేపట్టాలి లేదంటే పూర్తిగా తొలగించి వేరే జియో లేదా ఎయిర్ టల్ టవర్లు నిర్మించి మా గిరిజన ప్రజలకు సిగ్నల్ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నామన్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి రేషన్ కొరత రానివ్వకండి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : ఏజన్సీలో వివిధ స్కూళ్లకు సంబంధించిన మిడ్ డే మీల్స్ రేషన్ బియ్యం ఎప్పటికప్పుడు అందేవిధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు పేర్కొన్నారు. మారేడుమిల్లి జిసిసి కార్యాలయంలో జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీలోని కొన్ని పాఠశాలలకు మధ్యాహ్నం భోజనం పథకానికి సంబంధించిన రేషన్ బియ్యం సరిగా రావడం లేదని సంబంధిత అధికారులు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే వారి దృష్టికి రాగా ప్రాజెక్ట్ అధికారి వారు వెంటనే స్పందించి ముగ్గురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా డివిజనల్ లెవెల్ కమిటీ కి సంబంధించిన అధికారులు మిడ్ డే మీల్స్ బియ్యం పథకం నకు సంబంధించిన అంతిమ నిల్వ బియ్యం గురించి సంబంధిత స్కూలుకు డీలర్లు ఎందుకు ఇవ్వడంలేదని ఎంక్వయిరీ చేయుటకు జిపి సీఎం సొసైటీ మారేడుమిల్లి మండలము నకు వచ్చి డీలర్లను సమావేశపరిచన సందర్భంలో డీలర్లు వారి సమస్యలను విన్నవించి కమిటీకి సంబంధించిన అధికారులను సత్వరమే పరిష్కరించవలసినదిగా ప్రాజెక్ట్ అధికారి వారి ఆదేశించగా ఈరోజు మారేడుమిల్లి సివిల్ సప్లై డీలర్లతో సమావేశం ఏర్పాటుచేసి మిడ్‌డే మిల్లుకు సంబంధించిన రేషన్ బియ్యం వివరాలు తెలుసుకోవడం జరిగిందని డివిజనల్ మేనేజర్ తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శ్యాం కుమార్, డిజిటల్ సివిల్ సప్లై అధికారి సి. శ్రీహరి, డిప్యూటీ తాసిల్దార్ బాలాజీ,మారేడుమిల్లి సీనియర్ మేనేజర్ ముర్ల నాగ వెంకట రాజారెడ్డి, జిసిసి గోడౌన్ ఇంచార్ ఆర్.జిసిసి సేల్స్ బైస్లో, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న టీడీపీ అభ్యర్థి బోనెల

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం నియోజక వర్గం టీడీపిఅభ్యర్థి బోనెల విజయ్ చంద్ర గురువారంనాడు శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అయనపేరునఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు పూజలు నిర్వహించారు. ఉమ్మడి ప్రభుత్వం అత్యదిక మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి దేవుని సహకారం ఉండాలని పూజించినట్లు విజయ్ చంద్ర తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు సాలహరి, పెంటసత్యం నాయుడు, రౌతు వేణుగోపాల్, కంకణాల పల్లి అరవింద్, తెంటువెంకటఅప్పల నాయుడు, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, బలగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-చింతూరు : చింతూరులోని ఈ/42 సిఆర్పిఎఫ్ కమాండెంట్ శ్రీధర్మ ప్రకాష్ అసిస్టెంట్ కమాండెంట్ పి .ధివాకర్. ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించు కునేందుకు డ్రెస్సులు, వాలీబాల్, నెట్లు పంపిణీ చేశారు.జడ్పి స్కూల్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఏపిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ కె.సుబ్రమణ్యం, సిబ్బంది, పిల్లలు చింతూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది.

వాలీబాల్ జట్లు : చట్టి, బుర్కకోట, పాలగూడెం, సుధాగూడెం, జువ్విగూడెం, డిగ్రీ కళాశాల జట్ల వాలీబాల్ టోర్నమెంట్ టీ షర్టులు, వాలీబాల్ నెట్, బంతులతో గెలిచిన టీమ్లకు బహుమతులు అందజేసారు.

చెక్ పోస్టులను ఏఎస్‌పి తనిఖీ

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గల పి.కొనవలస చెక్ పోస్టు మరియు పద్మపురం చెక్పోస్టను పార్వతిపురం మన్యం జిల్లా ఏ ఎస్ పి సునీల్ సోరేన్ గురువారం క్షుణ్ణంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా సరిహద్దు చెక్పోస్టుల వద్ద క్షుణ్ణంగా వాహనాలును పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు అందజేశారు. అలాగే మండలంలో గల సమస్యాత్మక గ్రామాలను గుర్తించి శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పద్మాపురం, పెద్దవలస, రంతమాను వలస పలు గ్రామాలలో పోలింగ్ బూతులను పరిశీలించారు. ఏఎస్పి వెంట ఎస్సై పి.నారాయణరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యలలే పరిష్కారమే మా అజెండా

హిజ్రాలు సంఘం నాయకులు గీతారాణి

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గంలో ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ పరిష్కారం జరిగేలా పని చేయడమే తన అజెండాగా నిర్ణయం తీసుకున్నా అని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి, హిజ్రాలు సంఘం నాయకులు అడ్డాకుల గీతా రాణి అన్నారు.గురువారం ఎన్నికలు కార్యాచరణ లో భాగంగా తమ హిజ్రాలు కమ్యూనిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు.. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నేపథ్యంలో ప్రజాసమస్యలపై మనమేనిఫెస్టో తయారుచేయడం జరుగుతుందని మేనిఫెస్టో పత్రాఊ పట్టుకొని నియోజకవర్గంలో గడప గడపకు వెళ్లి ఓటు అడిగి మనకు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుదామని దానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘము నాయకులు ఆరిక చంద్రశేఖర్, పల్ల సురేష్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి నోటి సుభ్రత ముఖ్యం

విశాలాంధ్ర-కురుపాం : ఆరోగ్య వంతంగా ఉండాలంటే నోటి శుభ్రత తప్పనిసరి అని సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్య అధికారిని సుక్రత అన్నారు. గురువారం పరల్డ్ ఓరల్ హెల్త్ పరల్డ్ డే సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి సొంత వరకు నోటి దంతాలు పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ శరీరంలో అన్ని భాగాలకంట నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎందుకంటే దంతాలు చిగుల్లలో పగుళ్ల వలన బ్యాక్టీరియా నోట్లో చేరి అనేక రకాలైనటువంటి వ్యాధులు సంక్రమించే పరిస్థితి ఉంది కావున ప్రతి ఒక్కరు నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్ర స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్ర సూపర్డెంట్ డాక్టర్ శోభారాణి , వైద్య అధికారులు సునీల్, ఆశాకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజుకు సన్మానం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వడ్డిగూడెం కాలనీ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ కడుపు రాజును ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ఇంప్లిమెంటేషన్ అరకు జిల్లా కమిటీ సభ్యుడుగా ఎన్నికైన సందర్భంగా వడ్డే గూడెం గ్రామ నాయకులు మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు ముత్యాల చంద్రశేఖర్ కడుపు రాజు ముత్యాల సిద్దు శాలువాతో సత్కరించారు.

ఈవీఎంలపై పీఓ, ఏపీఓలకు శిక్షణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత గురువారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించి ఈవిఎంలపై శిక్షణ నిర్వహించడం జరిగింది. అలాగే పిఓ అండ్ ఎపిఓలకి ట్రైనింగ్ దృశ్య, ముందుగా మాస్టర్ ట్రైనర్స్‌కి ఈవిఎంల మీద మోటివేషన్ క్లాస్ తీసుకోవటం జరిగింది.